


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ప్రగతికి మూలం..
# పోలీసే!

- ప్రజా రక్షణకు.. వాళ్లది విశ్రాంతిలేని పహారా
- ఏపీ పోలీస్ అంటే.. ఎప్పటికీ స్పెషల్ బ్రాండ్
- నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని అణిచేసిన చరిత్ర
- పోలీస్ వ్యవస్థ.. ఇక మరింత బలోపేతం
- అధునాతన సాంకేతికతతో అనుసంధానం
- నాలుగు నెలల్లో రూ.100 కోట్లు ఇచ్చాం
- సంక్షేమానికి ఏటా రూ.20 కోట్ల నిధులు
- రక్షణ వ్యవస్థను భ్రష్టుపట్టించిన వైసీపీ
- సంక్షేమం, పటిష్టతను గాలికి వదిలేశారు..
- రూ.763 కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేశాం
- రానున్న రోజుల్లో 6100 పోస్టుల భర్తీ
- అమరవీరుల సంస్మరణ సభలో సీఎం చంద్రబాబు

2 లో



## అభివృద్ధికి
# కొత్త రెక్కలు!



- డ్రోన్ రంగానికి సమ్మిట్‌తో దిశానిర్దేశం
- డ్రోన్ వినియోగంపై స్పష్టమైన ప్రణాళిక
- అద్భుతాల సాధన దిశగా అధ్యయనం
- డ్రోన్, సీసీ కెమెరా, ఐఓటీని అనుసంధానించాలి
- సాంకేతిక యుగంలో డేటా గొప్ప ఆస్తి
- డ్రోన్ కార్పొరేషన్ సమీక్షలో సీఎం చంద్రబాబు

- వివరాలు 3 లో..

## గిరిజన విద్యకు ప్రాధాన్యత

- పిల్లలంతా స్కూళ్లకెళ్లేలా చర్యలు తీసుకోండి
- జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలి
- ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలి
- గిరిజన సంక్షేమంపై సీఎం చంద్రబాబు సమీక్ష

- వివరాలు 4 లో..

## ఇక శరవేగంగా
# అమరావతి నిర్మాణం

- కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో నిధులిచ్చేందుకు ముందుకొస్తున్న సంస్థలు
- తాజాగా రూ.11వేల కోట్ల రుణానికి హడ్కో అంగీకారం
- ఢిల్లీలో హడ్కో అధికారులతో మంత్రి నారాయణ చర్చలు ఫలప్రదం
- ఇప్పటికే రూ.15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు వరల్డ్ బ్యాంక్ అంగీకారం
- అమరావతి ఫేజ్-1 పనులకు అవసరమైన రూ.26 వేల కోట్లు సమకూరినట్లే

7

## ఉద్యోగాల కల్పన, నైపుణ్యశిక్షణ లక్ష్యంగా..
# వేగంగా మంత్రి లోకేష్ అడుగులు

- కేంద్ర ప్రభుత్వ సహకారం కోరిన మంత్రి
- కేంద్ర మంత్రి, అధికారులతో భేటీ
- స్కిల్ సెన్సస్‌పై మంత్రి లోకేష్ స్పెషల్ ప్రెజెంటేషన్
- అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్న కేంద్రం

- వివరాలు 5 లో..




## ఇసుకను రాష్ట్రం
# దాటనివ్వొద్దు

- కీలక మార్గాల్లో పటిష్ఠ పర్యవేక్షణకు చర్యలు
- సామాన్యుల ఫిర్యాదులకూ వ్యవస్థ ఏర్పాటు
- దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు
- ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి కొత్త ఆదేశాలు

- వివరాలు 4 లో..

## బెదిరించి దొంగ రిజిస్ట్రేషన్‌తో
# భూమి కొట్టేశారు

- పిన్నెల్లి సోదరుల దందాపై బాధితుల ఫిర్యాదు
- భూమి అమ్మిన వారితోనే చేయించారని ఆవేదన
- మాచర్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తతంగం
- న్యాయం చేయాలని ప్రజావేదికలో మంత్రికి వినతి
- అర్జీలు స్వీకరించిన కొలుసు పార్థసారథి, నేతలు

7



## ఇతర రాష్ట్రాలతో కాదు...
# దేశాలతోనే మాకు పోటీ!

- పారిశ్రామికవేత్తలకు అనువుగా టైలర్ మేడ్ పాలసీ రూపకల్పన
- 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలదే కీలకపాత్ర
- సరైన ప్రతిపాదనలతో వస్తే తగిన ప్రోత్సాహకాలు
- విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి దిశగా ఏపీ పరుగులు
- ఐసీఈఏ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



5

## గుర్ల మరణాలు
# గత ప్రభుత్వ పాపమే

- గత పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం
- గుర్లలో అతిసారకు కలుషిత నీరే కారణం
- గత ఐదేళ్లలో కనీసం నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదు
- రుషికొండ రాజ భవంతికి వెచ్చించిన నిధులను ఫిల్టర్ బెడ్ల కోసం వాడి ఉంటే జనానికి కష్టాలు తప్పేవి
- జల్‌జీవన్ మిషన్ నిధులతో గ్రామీణ రక్షిత నీటి సరఫరాకు మంచి రోజులు
- మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష చొప్పున సాయం
- మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- వివరాలు 8 లో..

# ప్రగతికి మూలం.. పోలీసే!

- ప్రజా రక్షణకు.. వాళ్లది విశ్రాంతిలేని పహారా
- ఏపీ పోలీస్ అంటే.. ఎప్పటికీ స్పెషల్ బ్రాండ్
- నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని అణిచేసిన చరిత్ర
- పోలీస్ వ్యవస్థ.. ఇక మరింత బలోపేతం
- అధునాతన సాంకేతికతతో అనుసంధానం
- నాలుగు నెలల్లో రూ.100 కోట్లు ఇచ్చాం
- సంక్షేమానికి ఏటా రూ.20 కోట్ల నిధులు
- రక్షణ వ్యవస్థను భ్రష్టుపట్టించిన వైసీపీ
- సంక్షేమం, పటిష్టతను గాలికి వదిలేశారు..
- రూ.763 కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేశాం
- రానున్న రోజుల్లో 6100 పోస్టుల భర్తీ
- అమరవీరుల సంస్మరణ సభలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులంతా ప్రజా హృదయాల్లో త్యాగధనులేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తులు కాపాడేందుకు రేయింబవళ్లు కర్తవ్య నిర్వహణకు సిద్ధమయ్యే పోలీసు సేవలను ఎంత కొనియాడినా తక్కువేనన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అమర వీరులకు నివాళి అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసు త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు వివరించారు. 1959, అక్టోబర్ 21న భారత్- చైనా సరిహద్దు లధక్ లోయలో భారతదేశ పోలీస్ బృందం పై చైనా ఆకస్మిక దాడికి పాల్పడినపుడు.. ప్రాణాలకు తెగించి ప్రతిఘటించిన పోలీసుల్లో పదిమంది అశువులు బాశారని, అనాటి త్యాగధనులకు నివాళే సంస్మరణ కార్యక్రమాలని వివరించారు. రాష్ట్రంలోనూ ఎందరో పోలీసు అధికార్లు విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలకు సిద్ధపడ్డారంటూ.. ఐపీఎస్‌లు కేఎస్ వ్యాస్, పరదేశినాయుడు,ఉమేష్‌చంద్రలను స్మరించుకున్నారు. న్యాయం, ధర్మం, ప్రజల కోసం పనిచేశారని నివాళి అర్పిస్తూ.. వారందరి ఆత్మకు శాంతికలగాలన్నారు. త్యాగధనుల స్ఫూర్తి ప్రతి పోలీస్‌లోనూ ఉందంటూనే.. అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. సమాజ హితానికి జరిగే కృషిలో పోలీసులే కీలకమంటూ.. సంఘ విద్రోహ శక్తుల భరతం పట్టడంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదన్నారు. 24/7 విధులు నిర్వర్తించేది పోలీసులేనని, విజయవాడ వరదలు, తిరుమల బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు సమయంలో పోలీసుల పనితీరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కితాబునిచ్చారు.

### శాంతి, భద్రతలకు తొలి ప్రాధాన్యం

దేశంమొత్తంమ్మీద ఏపీ పోలీస్ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు పొందారని, నక్సలిజం, కమ్యూనల్ హింస, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణిచేసిన ఘనత ఏపీ పోలీసుదేనన్నారు. జీరో క్రైంకు ఏపీ చేరాలని, నేరానికి పాల్పడాలంటేనే భయపడే పరిస్థితి రావాలంటూ.. అందుకు పటిష్ట పోలీస్ వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. శాంతి భద్రతలే మొదటి ప్రాధామ్యమంటూనే.. పోలీసు సంక్షేమం బాధ్యతగా.. వ్యవస్థ పటిష్టత కర్తవ్యంగా భావిస్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తెచ్చాం..

రాష్ట్ర విభజన తరువాత పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామని సీఎం చంద్రబాబు వివరించారు. వ్యవస్థ బలోపేతానికి వాహనాలు, పరికరాలు,సాంకేతిక సౌకర్యాలు సమకూర్చామన్నారు. అందుకు రూ.600 కోట్లు వెచ్చించామని, కొత్త వాహనాలకు రూ.150 కోట్లు, పోలీస్ స్టేషన్లు, క్వార్టర్ల ఆధునికీకరణ, మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్, టెక్ టవర్ నిర్మాణానికి రూ.170 కోట్లు వెచ్చించామన్నారు. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు, రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేశామన్నారు. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించినట్టు వివరించారు. కమ్యూనికేషన్ సిస్టమ్, డేటాసెంటర్‌కు రూ.25 కోట్లు, ఆయుధాలు, మొబిలిటీ, ఇతర నిర్మాణాలకు రాష్ట్రవాటాగా రూ.80 కోట్లు, ఈ-ఆఫీస్‌కు రూ.20కోట్లు ఖర్చు చేశామన్నారు. 617 పనులకు రూ.320కోట్లు ఖర్చు చేసినట్టు సీఎం చంద్ర బాబు వివరించారు. సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా పోలీస్ శాఖలో గ్రేహౌండ్స్‌కు పునాధులు వేశామంటూ నే.. విశాఖపట్నంలో ప్రత్యేక కేంద్రాన్ని నెలకొల్పా మన్నారు. 'కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగులో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16 కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు.



కక్ష సాధింపులు, రాజకీయ వేధింపుల కోసం గత ప్రభుత్వం పోలీస్‌వ్యవస్థను దుర్వినియోపర్చిందంటూ.. అందుకు ప్రతిష్టాత్మక ఐపీఎస్ వ్యవస్థనే ప్రయోగించారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులంటే రాగ ద్వేషాలకు అతీతంగా పనిచేసే వ్యవస్థ అని, నేరస్థులు ఏరూపంలో వచ్చినా పసిగట్టి సమర్థంగా ఎదుర్కొనే వ్యవస్థగా అభివర్ణించారు. ఆనాటి ముఖ్యమంత్రి రక్షణ కోసం రూ.12 కోట్లతో కంచె వేసుకున్నారుగానీ, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నిర్వహణకు ఐదేళ్లలో రూ.10 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. మరోవైపు సర్వే రాళ్లపైన రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయుక్తమైన సీసీ టీవీ కెమెరాలకు రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. ఈ మొత్తం ఇచ్చుంటే ఈరోజు అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి, పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వకపోవడం బాధాకరన్నారు. నాకు కూడా పెను సవాళ్లు ఉన్నాయని, రూ.10,50,000 కోట్లు గత ప్రభుత్వం వారసత్వంగా తీసుకున్న అప్పులన్నింటికీ వడ్డీ చెల్లించాలన్నారు. అప్పులు చెల్లించాల్సి ఉంది. ఇదే సమయంలో మీ సంక్షేమానికి పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

## రాజకీయాల ముసుగులో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

నేడు పోలీసు శాఖలో అనేక సవాళ్లు ఉన్నాయి, సైబర్‌నేరాలూ పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేశారు. నేరగాళ్ల కంటే మెరుగ్గా మనం టెక్నాలజీని అప్‌డేట్ చేసుకుంటే శాంతిభద్రతలను కాపాడగలమన్నారు. మనది పైచేయి అయినప్పుడే నేరగాళ్లను కట్టడి చేయగలుగుతామన్నారు.'కొందరు రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆ ముసుగు తీసి శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు అండగావుండే బాధ్యత ఈ ప్రభుత్వానిది. 1995 నుంచీ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాం. బాడీ వార్న్ కెమెరాలు తీసు కొచ్చాం. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని పర్యవేక్షించే వ్యవస్థ తెచ్చాం. డ్రోన్స్, సీసీటీవీ, సెల్‌ఫోన్లను సమర్థంగా ఉపయోగించుకోగలిగితే, రియల్‌టైమ్ పరిస్థితిని మానిటరింగ్ చేయగలిగితే.. నేరస్తులు దగ్గర కొచ్చేందుకు భయపడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. మూడో నేత్రం మన పోలీసు వ్యవస్థ అంటూ.. ఆ మూడో నేత్రానికి సహకరించే వ్యవస్థ టెక్నాలజీగా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రతి సెన్సిటివ్ ప్రాంతంలో సీసీటీవీ కెమెరా ఉంటుందని, అది కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమై.. అనలిటిక్స్, డేటాను మానిటర్ చేస్తామన్నారు. ఎవరైనా రౌడీయిజం చేయాలని చూస్తే అదే వారికి చివరిరోజు కావాలనేది ఆకాంక్షగా వివరిస్తూ.. ఆవిధంగా పోలీసు వ్యవస్థను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. కొందరు రాక్షసుల మాదిరి మహిళలపై అఘాయిత్యాలకు, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. 'ఆడబిడ్డలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా మోసగాళ్ల ట్రాప్‌లో పడొద్దు. ప్రతికేసునూ సవాలుగా ఛేదిస్తాం. చట్టపరంగా శాశ్వత పరిష్కారం చూపుతాం' అన్నారు. హిందూపురం, బద్వేల్, బాపట్ల ఘటనలకు సంబంధించి మూడు కేసులనూ ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు. తద్వారా తప్పుచేసిన వారికి శిక్ష పడుతుందన్నారు. నేరగాళ్లకు గుణపాఠం తప్పదన్నారు. పోలీసు శాఖను తక్కువగా అంచనా వేయొద్దని, నేరగాళ్లను పకడ్బందీగా కట్టడి చేస్తామని హెచ్చరించారు. 'గత ప్రభుత్వం రూ.763 కోట్లమేర పోలీసులకు సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్, టీఏ బిల్లులు లాంటివి పెండింగ్‌లో పెట్టింది. నేను హామీ ఇస్తున్నా. అంచెలవారీగా వాటిని పరిష్కరించి.. పోలీసు శాఖకు సహకరిస్తా. పెండింగ్‌ను క్లియర్ చేస్తా. రానున్న రోజుల్లో 6,100 మంది పోలీస్ కానిస్టేబుళ్లను నియమించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ఏడాదినుంచి పోలీసు సంక్షేమం కోసం కనీసం రూ.20 కోట్లు ఇస్తాం. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి అమరావతిలో ప్రత్యేక ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకుందాం. వచ్చే ఏడాదినుంచి అక్కడే సంస్మరణ జరుపుకుందాం. 2047నాటికి భారతదేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా తయారవుతుంది. మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే బాధ్యత మన పోలీసు వ్యవస్థపై ఉంది. అందుకు అంతా సన్నద్ధమవ్వాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.





# అభివృద్ధికి కొత్త రెక్కలు!

- డ్రోన్ రంగానికి సమ్మిట్‌తో దిశానిర్దేశం
- డ్రోన్ వినియోగంపై స్పష్టమైన ప్రణాళిక
- అద్భుతాల సాధన దిశగా అధ్యయనం
- డ్రోన్, సీసీ కెమెరా, ఐటీని అనుసంధానించాలి
- సాంకేతిక యుగంలో డేటా గొప్ప ఆస్తి
- డ్రోన్ కార్పొరేషన్ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): డ్రోన్ రంగంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఆయన డ్రోన్ కార్పొరేషన్‌పై సమీక్ష నిర్వహించారు. అమరావతి డ్రోన్ సమ్మిట్‌కు చేసిన ఏర్పాట్లను ప్రభుత్వ పెట్టుబడులు, మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ డ్రోన్ సమ్మిట్‌లో యువత, విద్యార్థులు ఎక్కువమంది భాగస్వామ్యం వహించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సీకే కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌ను కళాశాలలు, పాఠశాల విద్యార్థులు ఎక్కువమంది తిలకించే అవకాశం కల్పిస్తూ ఏర్పాట్లు చేయాలన్నారు. సదస్సులో జరిగే చర్చలు, కీలక ఉపన్యాసాల సారాంశం అన్నిటినీ క్రోడీకరించి ఏపీని డ్రోన్ రాజధానిగా చేయడానికి ఇవన్నీ ఎలా దోహదపడతాయనే దిశగా కసరత్తు చేయాలని ఆదేశించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డేటా అనేది గొప్ప సంపదని అన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు, ఐఓటీ, వాట్సాప్‌లను అనుసంధానం చేసుకోవడం ద్వారా రియల్‌టైమ్‌లో సమస్యలను పర్యవేక్షించడమే కాకుండా, రియల్‌టైమ్‌లో పరిష్కారాలు కనుగొనవచ్చున్నారు. డ్రోన్లను ఎన్ని విధాలుగా ఉపయోగించవచ్చనే అంశంపై అంచనా ఉండాలని, ప్రభుత్వంలో ఏయే శాఖలు డ్రోన్లను ఉపయోగించుకునే అవకాశముంది, ఎన్నెన్ని ఉపయోగించుకోవచ్చు అనేదానిపైన స్పష్టత ఉండాలన్నారు. అవసరమైతే ప్రధానంగా డ్రోన్లను ఉపయోగించుకునే అవకాశాలున్న శాఖల ఉన్నతాధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసి అధ్యయనం చేయాలన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)తో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని, డ్రోన్ల యూస్ కేసెస్‌లో ఏఐకి ఉన్న అవకాశాలను పరిశీలించి ఆ దిశగా వీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని దేశాలు డ్రోన్లను యుద్ధాలు చేయడానికి ఉపయోగించుకుంటున్నాయని, మనం తద్భిన్నంగా అభివృద్ధి సాధనకు ఉపయోగిద్దామన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. డ్రోన్ల ద్వారా ఇప్పుడు భూసార పరీక్షలు నిర్వహించవచ్చని, పంట ఎంత దిగుబడి వస్తుందో అంచనావేయొచ్చని, ఎక్కడ పంటకు తెగులు సోకిందో ఇట్టే తెలుసుకుని, పంటంతా మందులు పిచికారి చేయకుండా కేవలం తెలుగు సోకిన ప్రాంతంలో మాత్రమే మందులు పిచికారి చేసి వ్యయాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అలాగే దోమల నివారణ, విద్యుత్ లైన్ల పర్యవేక్షణ, రహదారుల పర్యవేక్షణ ఇలా పలురంగాలు, పలు విధాలుగా డ్రోన్లను వినియోగించుకోవచ్చని చెప్పారు. సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీ!

- నేటి నుంచి అమరావతి డ్రోన్ సమ్మిట్
- ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- సదస్సులో రెండు ఎంఓయూలపై సంతకాలు
- డ్రోన్ పాలసీ ముసాయిదా ఆవిష్కరణ
- నేటి సాయంత్రం పున్నమీ ఘాట్‌లో షో
- ప్రజలంతా తిలకించేలా విస్తృత ఏర్పాట్లు
- పెట్టుబడుల శాఖ కార్యదర్శి సురేష్ పిలుపు



అమరావతి (చైతన్య రథం): రెండు రోజులపాటు నిర్వహించే అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024కు ఏర్పాట్లు పూర్తయ్యాయని, సదస్సును విజయవంతం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడులు, మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. సచివాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి డ్రోన్ సమ్మట్ ఏర్పాట్లను వివరించారు. మంగళగిరి సీకే కన్వెన్షనులో సదస్సును ఉదయం 10.30కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని, కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు పాల్గొటారన్నారు. సదస్సుకు అంచనాలకు మించి ప్రజలు, ఔత్సాహికుల నుంచి స్పందన వచ్చిందన్నారు. సదస్సులో పాల్గొనేందుకు 6,929మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. రాష్ట్రాన్ని దేశానికి డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీని తీర్చిదిద్దాలన్నది సీఎం సంకల్పమని అంటూ, ఆయన ఆశయ సాధనకనుగుణంగా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సదస్సులో మొత్తం 9 సెషన్లు, నాలుగు కీలకోపన్యాసాలు ఉంటాయన్నారు. డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమని, ఈ రంగంలో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిచేలా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. 20నుంచి 24 రంగాల్లో డ్రోన్లను ఉపయోగించడానికి అపారమైన అవకాశాలున్నాయని చెప్పారు.

**2 ఎంఓయులు**

ఈ సదస్సులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటీతో ఈ అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నామన్నారు. క్వాలిటీకౌన్సిల్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న ఎంఓయూ వల్ల ఏపీకి డ్రోన్ రిమోట్ పైలట్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేసే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో 20వేలమందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అలాగే తిరుపతి ఐఐటీని నాలెడ్జ్ పార్టనర్‌గా చేసుకుంటూ మరో ఎంఓయూ కుదుర్చుకుంటున్నామని తెలిపారు.

**50 ఎగ్జిబిట్స్**

డ్రోన్ సదస్సులో భాగంగా సీకే కన్వెన్షన్ సెంటర్లో డ్రోన్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. 50 ఎగ్జిబిట్స్‌ని ఇందులో ప్రదర్శిస్తున్నామన్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచిఈ ప్రదర్శనను ప్రజలు, విద్యార్థులు, ఔత్సాహికులు తిలకించవచ్చని తెలిపారు.

**హ్యాక్‌థాన్‌కు 520మంది**

ఈ సదస్సులో భాగంగా ఔత్సాహికుల కోసం డ్రోన్ హ్యాక్ థాన్ నిర్వహించామని, ఇందులో 520మంది పాల్గొన్నారని చెప్పారు. 9 థీమ్స్‌లో పోటీని నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామన్నారు. ముందుగా కేవలం ముగ్గురు విజేతలను మాత్రమే ఎంపిక చేయాలని అనుకున్నామని, అయితే ప్రజల నుంచి వచ్చిన స్పందన చూశాక ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. దాంతో నాలుగు కేటగిరీల్లో ఒక్కో కేటగిరీలో ముగ్గురు విజేతలనుఎంపిక చేస్తున్నామని, మొదటి బహుమతి రూ.3 లక్షలు, రెండో బహుమతి రూ.2లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష ఇస్తున్నామని, 22వ తేదీ సాయంత్రం పున్నమీఘాట్‌లో జరిగే సాంస్కృతిక కార్యక్రమంలో సీఎం చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

- నేడు వాయుగుండంగా, రేపు తుపానుగా మారే అవకాశం
- 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రకు భారీవర్ష సూచన

అమరావతి (చైతన్యరథం): తూర్పు మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్రంలో సోమవారం తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మంగళవారానికి వాయుగుండంగా మారుతుందని, ఈ నెల 23నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని వివరించింది. ఆ తర్వాత తుపాను వాయువ్య దిశగా పయనించి 24 ఉదయానికి ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి చేరుకునే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఈనెల 24, 25 తేదీల్లో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన చోట్ల విస్తారంగా, తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. 23, 24 తేదీల్లో తీరం వెంబడి గంటకు 45 నుండి 65కిమీ వేగంతోఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. 22 నుంచి 25వరకు సముద్రం అలజడిగాఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు. సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



**అప్రమత్తంగ ఉన్నాం: స్పెషల్ సీఎస్ సిసోదియా**

బంగాళాఖాతంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కేంద్ర కార్యదర్శులు, రక్షణ శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ డైరెక్టర్ జనరల్, ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు, ఐఎండి డైరెక్టర్ జనరల్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు. ఏపీ నుంచి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా హాజరయ్యారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో తీసుకున్న ముందస్తు చర్యలను రెవెన్యూ శాఖ (విపత్తులు) స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా వివరించారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసి తీసుకోవాల్సిన చర్యలపై హెచ్చరికలు జారీ చేశామన్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్య కారులను వెనక్కి పిలిపించామని తెలిపారు. ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు, సహాయక శిబిరాలకు తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్ ఆటంకం కలిగితే వెంటనే పునరుద్ధించడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి వాతావరణ పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అమలు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు.

# గిరిజన విద్యకు ప్రాధాన్యత

- పిల్లలంతా స్కూళ్లకెళ్లేలా చర్యలు తీసుకోండి
- జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలి
- ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలి
- గిరిజన సంక్షేమంపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారాన్ని అందజేస్తానని, అందుకు తగ్గట్టుగా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తూ గిరిజనుల, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కోరారు. సోమవారం రాష్ట్ర సచివాల యంలో గిరిజన సంక్షేమశాఖ అధికారులతో ఆయన సమావేశమై పలుపథకాల ప్రగతిని సమీక్షించారు. గిరి జనుల సంక్షేమానికి, వారి ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని, అందుకు తగిన మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వపరంగా విడుదల చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. విద్య,వైద్య,ఆరోగ్యం,తాగునీటి సరఫరా, రహదారులు, కమ్యూనికేషన్ తదితర మౌలిక వసతుల కల్పనతోపాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే అవసరమైన జీవనోపాధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని ఆదేశించారు.

గిరిజనుల విద్యకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, పిల్లలందరూ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించా లని, అవసరమైతే ప్రత్యేక బ్రిడ్జి కోర్సులు నిర్వహించి పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు.అక్షయ పాత్ర సంస్థ ద్వారా గిరిజన విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందజేసే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలుతూ అందుకు అవసరమైన రూ.337 కోట్ల నిధుల ను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అంశంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రెండు రోజులకు ఒకసారి ఏఎన్ఎం తో వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని, ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి వేళల్లో ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తల్లీ, బిడ్డల మోర్టా లిటీ రేటును తగ్గించే విధంగా మరియు సికిల్ సెల్ వ్యాధిని పూర్తిస్థాయిలో నివారించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్ఆర్ఇజి ఎస్ ద్వారా గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యాన్ని కల్పించేందుకు రూ.1200 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టును రూపొందించాలన్నారు. వచ్చే ఏడాది జనవరికల్లా బిఎస్ఎన్ఎల్‌తో పాటు ఇతర కమ్యూనికేషన్ నెట్ వర్కులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెద్దఎత్తున పెంచేలా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని పెద్దఎత్తున సద్వినియో గం చేసుకోవాలని, ప్రతి యూనిట్ ఏర్పాటుకు దాదాపు రూ.60 వేల మేర ప్రభుత్వపరంగా సాయం అందజేస్తామన్నారు.

గిరిజనుల జీవనోపాధి మెరుగుకై కాఫీ, మిరియాల సాగును మరింత ప్రోత్సహించాలని, ప్రస్తుతం 2.5 లక్షల ఎకరాల్లో సాగుతున్న కాఫీ సాగును మరో లక్ష ఎకరాల మేరకు విస్తరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కాఫీపంట సాగును విస్తరిం చేందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వపరంగా అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ, ప్రవేటు భాగస్వామ్యంతో కాఫీసాగును మరిం త ప్రోత్సహించి, పెద్దఎత్తున గిరిజనులకు ఆదాయం వచ్చే విధానాన్ని రూపొందించాలని, అందుకు అవసర మైన స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేస్తా మన్నారు. పసుపు సాగును జాయింట్ వెంచర్‌పై ప్రోత్స హిస్తే గిరిజనులకు మరింత మేలు జరుగుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా తేనె దిగుబడిని పెద్దఎత్తున ప్రోత్సహిం చేలా డాబర్‌లాంటి ప్రయివేట్ కంపెనీల సహకారం పొందాలన్నారు. ట్రైకార్‌ద్వారా గిరిజనులకు తగిన ఆర్థిక సహకారం అందేవిధంగా కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్దఎత్తున ఉపయోగించుకోవాలన్నారు.

గత జూలై 30న గిరిజన సంక్షేమ శాఖపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా చేపట్టిన పనుల ప్రగతి, మీటింగ్ అజెండా అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కన్నబాబు వివరించారు. గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ఎంటి కృష్ణబాబు, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, జీసీసీ అధికారులు, ఐటీడిఏ పీవోలు తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## ఇసుకను రాష్ట్రం దాటనివ్వొద్దు

- కీలక మార్గాల్లో పటిష్ట పర్యవేక్షణకు చర్యలు
- సామాన్యుల ఫిర్యాదులకూ వ్యవస్థ ఏర్పాటు
- దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు
- ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి కొత్త ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): పొరుగు రాష్ట్రాలకు ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు, లభ్యత పెంచేందుకు సీనరేజి రద్దు చేసినట్టు సీఎం పునరుద్ఘాటించారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు మార్గాల్లో తరలింపు అధికంగా జరుగుతోందని, ఆయా మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానంపై సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉచిత ఇసుక విధానం నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు కూడా ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. 'గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపునకు అనుమతిద్దాం. ఇసుక తీసుకెళ్లేవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలి. రీచ్‌ల్లో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేటుకు అప్పగింతపై ఆలోచించాలి. ఈ ప్రక్రియ మొత్తాన్ని జిల్లాస్థాయి శాండ్ కమిటీ పారదర్శకంగా పర్యవేక్షించాలి. ఇసుక అందుబాటులో లేని జిల్లాల్లో స్టాక్ యార్డుల ద్వారా సరఫరా చేయాలి. ఉచిత ఇసుక పాలసీని ఎవరైనా ఎక్కడైనా దుర్వినియోగం చేసినట్లయితే తీవ్రమైన చర్యలు ఉంటాయి' అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# పండుగనాడు 'దీపం' వెలుగు!

- దీపావళి నుంచే సిలిండర్ల హామీ అమలు
- మహిళలకు ముఖ్యమంత్రి కానుక
- 'సూపర్ సిక్స్'లో ఎన్డీయే తొలి సిక్సర్
- మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..
- అర్హులందరికీ మూడు ఉచిత సిలిండర్లు
- 'దీపం'.. గొప్ప ముందడుగు: సీఎం చంద్రబాబు
- 24 నుంచే బుకింగులకు ముఖ్యమంత్రి ఆదేశం
- ఏటా ప్రభుత్వంపై రూ.2,684 కోట్ల భారం
- ఐదేళ్లలో రూ.13.423 వేల కోట్లు..




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి కానుక ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరో సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఐదు సంతకా లతో మేనిఫెస్టో హామీలను, అన్న క్యాంటీన్‌ల వంటి కార్యక్రమాలను అమల్లోకితెచ్చిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా 31నుంచి దీపావళి సంద ర్భంగా దీపం పథకాన్ని మహిళలకు అందించనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటిగా దీపం పథకం కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా దీపం పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించనున్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని... దీపావళి నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగమైన దీపం పథకం అమలు గొప్ప ముందడుగని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించా రు. దీపం పథకంతో ఈ దీపావళి పండుగ ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని సీఎం అన్నారు. కార్యక్రమంపై సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధి కారులు, చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొ రేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులతో సీఎం సమీక్షిం చారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సమీక్ష నిర్వహించా రు. ఆర్థిక సమస్యలు ఉన్నా... పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులోభాగంగా ఈనెల 31న దీపావళి పథకం ప్రారంభించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతగల ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని వర్తింప చేయాల న్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24 నుండి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని, ఈనెల 31నుంచి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించడం జరుగుతుందని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమచేయాలని, ఆవిధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చామని.... ఇప్పుడు మళ్లీ మూడు గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. వంట గ్యాస్ కోసం వెచ్చించే ఖర్చును గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చని సీఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయన్నారు. అందుకే ఆర్థిక కష్టాలున్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని సీఎం అన్నారు. అర్హతగల ఏ ఒక్క లబ్దిదారునికి ఈ పథకం వర్తింపచేయలేదన్న విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సమావేశంలో తొలుత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు రూ.25ల సబ్సిడీ ఇస్తుండగా, ప్రస్తుతం ప్రతి సిలిండర్ ధర రూ.851లుగా ఉందని వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల భారం పడుతుందని, అదే ఐదేళ్ళకు కలిపి రూ.13వేల 423 కోట్ల భారం పడుతుందని వివరించారు.

చైతన్యరథం

## పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే..

# సమాజానికి స్వేచ్ఛ, భద్రత





- కొనియాడిన హెూం మంత్రి వంగలపూడి అనిత
- కెఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర, పరదేశి నాయుడు వంటి అధికారులు ఆదర్శం
- టెక్నాలజీతో సైబర్ నేరాల నియంత్రణ
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో పోలీసుల సంక్షేమం దిశగా అడుగులు

అమరావతి(చైతన్యరథం): పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే సమాజం స్వేచ్ఛగా జీవిస్తూ, భద్రంగా బతుకుతోందని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తెగువను నేర్పుతూ కని, పెంచిన పోలీసుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆమె సెల్యూట్ చేశారు. సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారికి ఈ సమాజం రుణపడి ఉందన్నారు. సంఘ విద్రోహ శక్తులను ఎదిరించి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన కె.ఎస్.వ్యాస్ , ఉమేష్ చంద్ర, పరదేశి నాయుడు వంటి వారెందరో పోలీస్ వ్యవస్థకే ఆదర్శమన్నారు. పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన వారికి ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత నివాళులర్పించారు. నవతరానికి ఉత్సాహాన్ని స్ఫూర్తిని, ప్రేరణను రగిలించడమే పోలీసు అమరవీరుల సంస్మరణ నిర్వహించుకోవడం వెనుక ముఖ్య ఉద్దేశమన్నారు.

### సీఎం చంద్రబాబు నాయకత్వంలో పోలీసుల సంక్షేమం దిశగా అడుగులు

సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. రూ.10 కోట్లతో సైనిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే అందుకు నిదర్శనమన్నారు. టెక్నాలజీని వినియోగించుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తామని హెూం మంత్రి వెల్లడించారు. విజయవాడ కమిషనరేట్ కేంద్రంగా సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక యాప్‌ను తీసుకు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై సామాన్యులకు అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని ఆమె స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో నిలిచిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను రాబోయే 6 నెలల్లో భర్తీ చేస్తామని ఈ సందర్భంగా హెూం మంత్రి తెలిపారు. తుపానులు, వరదలు, దసరా శరన్నవరాత్రులు, శ్రీవారి బ్రహ్మోత్సవాల బందోబస్తులో పోలీసుల పనితీరును ఆమె ప్రశంసించారు. విజయవాడ వరదల్లో ప్రజల ప్రాణాలను కాపాడడంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది అందించిన సేవలు యావత్ దేశాన్ని కదిలించాయన్నారు. యువత.. డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారాఅవగాహన కలిగించి అప్రమత్తం చేస్తామన్నారు.



## పోలీసు అమరవీరులకు మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారి త్యాగాలు, సేవలు స్మరిస్తూ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణకు రాత్రింబవళ్లు పనిచేసేది పోలీసులే అన్నారు. విధి నిర్వహణలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేశారన్నారు.

# రాష్ట్రంలో ఎన్ఎఫ్ఎస్‌యూ క్యాంపస్ ఏర్పాటు చేయండి

**- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు టీడీపీపీ నేత లావు వినతి**

న్యూఢిల్లీ (చైతన్యరథం): జాతీయ ప్రాముఖ్యత కలిగిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ (ఎన్ఎఫ్ఎస్‌యు) క్యాంపస్‌ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు టీడీపీపీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో అమిత్ షాను కలిసి ఎంపీ లావు వినతి పత్రం అందజేశారు. ప్రతిష్ఠాత్మక ఎన్ఎఫ్ఎస్‌యు క్యాంపస్‌లు ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటయ్యాయని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దురదృష్టవశాత్తూ 2014లో అశాస్త్రీయ విభజనతో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్ అనేక కేంద్ర సంస్థలను కోల్పోయిందని కూడా కేంద్ర హెూం మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని అమరావతి, విశాఖ నగరాలు ఎన్ఎఫ్ఎస్‌యు క్యాంపస్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలన్నారు. ఈ రెండింటిలో ఏదో ఒక చోట ఎన్ఎఫ్ఎస్‌యును ఏర్పాటు చేయాలని లావు కోరారు.

కాస్మోపాలిటన్ స్వభావంతో పాటు, అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఒకటైన విశాఖపట్నం ఎన్ఎఫ్ఎస్‌యు క్యాంపస్‌కి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందన్నారు. విశాఖపట్నం నగర వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక అభివృద్ధి, కనెక్టివిటీల నేపథ్యంలో ఈ ప్రసిద్ధ సంస్థను నెలకొల్పేందుకు అనువైన ప్రదేశమని తెలిపారు.



మరో పక్క అమరావతిని ప్రజా రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అక్కడ పుష్కలమైన భూ లభ్యతతో పాటు, మరో ప్రధాన నగరమైన విజయవాడకు దగ్గరగా ఉందని, అందుకే ఎన్ఎఫ్ఎస్‌యు క్యాంపస్ ఏర్పాటుకు అమరావతి కూడా అనువైన ప్రాంతమని తెలిపారు. విశాఖపట్నం, అమరావతి రెండింటికీ ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు నగరాల్లో ఎక్కడైనా ఒకచోట నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ ను మంజూరు చేయాలని కోరారు. ఇది రాష్ట్ర ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయడమే కాకుండా ఈ ప్రాంతంలో విద్యావకాశాలను, అభివృద్ధి అవకాశాలను మరింత పెంచుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చండి

అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న బేడా (బుడగ) జంగం సామాజిక వర్గానికి సంబంధించిన అత్యవసర, దీర్ఘకాలిక సమస్యను అమిత్ షా దృష్టికి ఎంపీ లావు తీసుకొచ్చారు. ఏపీ రాష్ట్ర సాంస్కృతిక, సామాజిక నిర్మాణంలో ప్రత్యేకమైన, సమగ్రమైన పాత్ర పోషిస్తున్న బేడా జంగం సమాజం.. సామాజిక, ఆర్థిక, జీవనోపాధి పరిస్థితులకు సంబంధించి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని వివరించారు. బేడా (బుడగ) జంగం సామాజికవర్గం... వారి సాంప్రదాయ వృత్తులు, ఆచారాలకు గుర్తింపు పొందిందన్నారు. బుడగ జంగాల గుర్తింపు, జీవనోపాధి, సమగ్ర అభివృద్ధికి సంబంధించిన సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. దీంతో వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ప్రస్తుతం వారు తమ కుల ధృవీకరణ పత్రాల కోసం కూడా సరిగ్గా దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని, వారికి సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాల లభ్యత మెరుగుపర్చేందుకు, వారి సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చడానికి సమగ్ర విధానాన్ని రూపొందించడం చాలా ముఖ్యమని అమిత్ షా కి తెలిపారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కేటగిరీలో చేర్చాలనే వారి డిమాండ్‌ను ప్రాధాన్య ప్రాతిపదికన పరిశీలించాలని కోరారు.

## మండల రిసోర్స్ సెంటర్ల పునరుద్ధరణ

**గ్రీవెన్స్‌లో వినతితో సమస్య పరిష్కారం**

**మాజీ మంత్రి జవహర్‌కు సభ్యుల కృతజ్ఞతలు**

అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీ సభ్యులు సోమవా రం మాజీ మంత్రి కె.ఎస్.జవహర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాం లో ఉద్యోగాలు కోల్పోయిన 41 మంది మండల రిసోర్స్ సెంటర్ సభ్యులు ఇటీవల టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో జవహర్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. స్పందించిన ఆయన వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. దీంతో ఎమ్మార్పీ సభ్యులు సోమవారం రాజమండ్రిలో జవహర్‌ను కలిశారు. గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మండల రిసోర్స్ సెంటర్లను జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు పాలన అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మార్పీ వ్యవస్థను తిరిగి ప్రారంభించడం అభినం దనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్ సెల్ కార్యక్రమా నికి రావటం, సీనియర్ నాయకులకు తమ సమస్యలు చెప్పుకోవటంతో సమస్య పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు చొరవ చూపిన జవహర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

# గుర్ల మరణాలు గత ప్రభుత్వ పాపమే

- గత పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం
- గుర్లలో అతిసారకు కలుషిత నీరే కారణం
- గత ఐదేళ్లలో కనీసం నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదు
- రుషికొండ రాజ భవంతికి వెచ్చించిన నిధులను ఫిల్టర్ బెడ్ల కోసం వాడి ఉంటే జనానికి కష్టాలు తప్పేవి
- జల్‌జీవన్ మిషన్ నిధులతో గ్రామీణ రక్షిత నీటి సరఫరాకు మంచి రోజులు
- మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష చొప్పున సాయం
- మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




విజయనగరం(చైతన్యరథం): గత ప్రభుత్వ పాపాలు శాపంగా మారి నేడు ప్రజల ప్రాణం మీదకు తెస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజమెత్తారు. పంచాయతీలకు నిధులు ఇవ్వడం కాదు కదా... కనీసం రక్షిత తాగు నీరు సరఫరా వ్యవస్థలో నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదు. ఫలితంగా గ్రామీణ తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తి కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయన్నారు. గత ప్రభుత్వం మీద తప్పులు తోసేయాలని ఈ మాటలు చెప్పడం లేదని, రూ.600 కోట్లు వెచ్చించి రుషికొండ మీద రాజభవనం కట్టుకున్నారు తప్పితే, ఆ డబ్బుతో పేద ప్రజలకు రక్షిత మంచినీరు అందేలా ఫిల్టర్ బెడ్లను మార్చాలన్న ఆలోచన చేయలేదే అనే ఆవేదన తోనే ఆ విధంగా మాట్లాడాల్సి వస్తోందన్నారు. ఆ మొత్తంతో రక్షిత తాగు నీటికి నిర్వహణ పనులు చేసి ఉంటే ప్రజలకు ఆరోగ్యం ప్రమాదంలో పడేది కాదన్నారు. గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పిదాలను సరిజేయడానికే తమ పాలనా సమయం సరిపోతోందన్నారు. విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో అతిసార వ్యాధి ప్రభావంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం పవన్‌కళ్యాణ్ విజయనగరం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

అనంతరం మీడియాతో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి ఉందని స్పష్టంచేశారు.ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం పూర్తిస్థాయి బాధ్యతతో ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికే మాకు చాలా సమయం పడుతోంది. నా శాఖల బాధ్యతలు తీసుకున్న తరవాత గత ప్రభుత్వహయాంలోని లెక్కలు,నిధుల మళ్లింపు చూస్తుంటే గ్రామీణ పరిపాలన మీద ఇంత నిర్లక్ష్యం చేశారా అని బాధేస్తోంది.అధికారులు,సిబ్బందిని దేనిపై ప్రశ్నించినా గత ప్రభుత్వంలో నిధుల లేమి, నిర్లక్ష్యం, నిర్లిప్తతే సమాధానం అవుతోంది. పాలన విషయాల్లో మేం తప్పించుకోవాలని భావించడం లేదు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని పవన్ చెప్పారు.

## జల్ జీవన్‌కు నిధులొచ్చాయి

గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా దారి మళ్లించింది. రూపాయి కూడా పంచాయతీల ఖాతాల్లో జమ చేయలేదు. పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ లేక అన్ని పనులు మూలనపడ్డాయి. దీంతో గ్రామాల్లో పాలన మొత్తం కుంటుపడింది. పారిశుద్ధ్య సమస్యలతో పాటు తాగునీటి సమస్యలు పంచాయతీలను చుట్టుముట్టాయి. గత పాలకులు చేసిన పాపాలు ఇప్పుడు బయటపడి శాపాలుగా మారుతున్నాయి.

విజయనగరం జిల్లా గుర్ల ఘటన చాలా బాధాకరం. స్వచ్ఛమైన తాగు నీరు పొందటం అనేది పౌరుల ప్రాథమిక హక్కు. అది కలుషితం కావడం బాధాకరం. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కింద ఈ నెల 18వ తేదీన రూ.580 కోట్ల నిధులు వచ్చాయి. ఆ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తే మరిన్ని నిధులు వచ్చేందుకు అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వ్యవస్థను పూర్తి స్థాయిలో ఆధునికరించేందుకు జలజీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం. ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేలా తగిన చర్యలు తీసుకుంటామని పవన్ తెలిపారు.

## చంపానది కాలుష్య నివారణపై దృష్టి

గుర్ల అతిసార ఘటనకు చంపావతి నది కాలుష్యం కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. చంపావతి నది నుంచి 29 గ్రామాలకు నీరు సరఫరా అయ్యే పంపింగ్ స్కీంను పరిశీలించాను. ఇతర గ్రామాల్లో నీటి కాలుష్యం తక్కువే అయినా గుర్లకు సంబంధించి పైపులైన్లలో ఒత్తిడి వల్ల నీరు వెనక్కు వచ్చే సమయంలో కలుషితం అయిఉండొచ్చని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణమైన చంపావతి నది నీటి కాలుష్యాన్ని నివారించాలి. నదిలో, నది ఒడ్డున చెత్త వేయడం వల్ల అది కుళ్లిపోయి నది నీటిలో కలుస్తోంది. అదే నీటిని మళ్లీ ప్రజలు శుద్ధి చేయకుండానే తాగుతున్నారు. దీని వల్ల అతిసారతోపాటు ఇతరవ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వనరులను సురక్షితంగా ఉంచుకునే విషయంలో శాశ్వత పరిష్కారం ఆలోచిస్తున్నాం. మంచి నీటి చెరువులు, కుంటలు ఇతర మంచి నీటి వనరుల పాయింట్లను తీర్చిదిద్ది, అక్కడఏ మాత్రం అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసు కుంటాం. చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే గ్రామీణుల ఆరోగ్యానికి కూడా రక్షణగా ఉంటుందని పవన్ అన్నారు.

## బహిరంగ మలవిసర్జనపై చైతన్య కార్యక్రమాలు

గ్రామాల్లో ఇప్పటికీ బహిరంగ మలవిసర్జన జరుగుతోంది. ఇళ్లలోని మరుగు దొడ్లు ఉన్నా గ్రామీణులు వాడటం లేదు. దీంతో నదీ ప్రాంతాలు, కాలువలు, వాగులు, వంకలు కలుషితం అవుతున్నాయి. గుర్ల ఘటనకు చంపావతి నది ఒడ్డున బహిరంగ మలవిసర్జన కూడా కారణం. దీనిపై జిల్లా కలెక్టరు అంబేద్కర్ అధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ చైతన్య కార్య క్రమాలు నిర్వహించాలని సూచించాను. దీనిపై ప్రజల్లో కూడా అవగాహన రావాల్సిన అవసరం ఉంది.బహిరంగ మల విసర్జన నిరోధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేస్తూ,నిధులు వెచ్చిస్తున్నాయి. అవసరం అని చెప్పినవారికి వెంటనే వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మిస్తున్నారు.దీన్ని ప్రజలు ఉపయోగించుకు నేలా క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహనపెంచాలి. అప్పుడే ప్రజలంతా నిండు ఆరోగ్యంతో ఉంటారని పవన్ అన్నారు.

## మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష సాయం

గుర్ల ఘటనపై సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. అతిసార ప్రబలటానికి కారణాలు ఏమిటో పూర్తిస్థాయిలో నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం తరఫు నుంచి బాధితులకు తగిన పరిహారం అందిస్తాం. ప్రస్తుతం నా సొంత నిధుల నుంచి బాధిత పది మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పన అందిస్తాను. మృతుల పిల్లల విద్యకు తగిన భరోసాఇస్తాం. మానవతా దృక్పథంతో ఈ నిధులు వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాయని భావిస్తున్నాను. నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం కూడా తగిన విధంగా స్పందిస్తుంది. రాష్ట్రంలో ఉన్న పంచాయతీల్లో ముఖ్యంగా తాగునీటి అవసరాలకు సంబంధించి పనులపై దృష్టిపెడతాం. దీనికి పక్కా ప్రణాళికతో ఇటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు అవసరమైతే కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకువచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడుతాను. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత తాగునీటి వ్యవస్థకు జీవం పోస్తామని పవన్ చెప్పారు. సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకటరావు, లోకం నాగ మాధవి, అదితి గజపతిరాజు, కోళ్ల లలితకుమారి, నిమ్మక జయకృష్ణ, బోనెల విజయ్‌చంద్ర, ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అతిసార బాధితులకు పరామర్శ

సమీక్షకు ముందు గుర్లలో అతిసార బాధితులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడారు. వ్యాధి వ్యాప్తి, కారణాలపై అధికారులను ఆరా తీశారు. బాధిత కుటుంబాలను కలిసి మాట్లాడారు. గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడి ఇబ్బందులు తెలుసుకున్నారు. అంతకు ముందు నెల్లిమర్ల మండలం ఎస్ఎస్ఆర్ పేట వద్ద గుర్ల తాగునీటి పథకాన్ని పవన్ పరిశీలించారు.

# రాకెట్ యుగంలోనూ డోలీ మోతలా..

- గిరిజన ప్రాంతాల్లో అందుబాటులో అంబులెన్స్‌లు, మెరుగైన వైద్యసేవలు
- గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం
- గత ఐదేళ్లలో నిర్వీర్యమైన ఐటీడీఏలను తిరిగి బలోపేతం చేస్తాం
- పీవోలతో సమీక్షలో మంత్రి సంధ్యారాణి



అమరావతి (చైతన్యరథం): సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లను బలోపేతం చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఐటీడీఏ పీఓలతో మంత్రి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏలను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా గిరిజనులకు కనీస సహాయం కూడా అందలేదన్నారు. గిరిజన హాస్టళ్లలో విద్యార్థులు తినడానికి కంచాలు, పడుకోడానికి దుప్పట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా కల్పించలేదు. గిరిజనులకు ట్రైకార్ రుణాలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితిని మార్చేందుకు ఐటీడీఏ పీఓలు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం నుండి అవసరమైన సహకారం ఉంటుందన్నారు. అదే విధంగా, హాస్టల్లో గిరిజన విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రైకార్ లోన్లు నిజమైన పేద గిరిజనులకు అందేలా చూడాలన్నారు. గిరిజనులు పండించే ప్రతి ఒక్క వస్తువును జీసీసీలు నేరుగా కొనుగోలు చేస్తే దళారుల సమస్యను అరికట్టవచ్చు అని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు

రాకెట్‌లో ప్రయాణం చేస్తున్న ఈ రోజుల్లో కూడా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు లేక అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు డోలీల్లో తీసుకురావాల్సి వస్తుందంటే, వారి జీవన విధానం ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతోంది. గర్భిణులు సరైన సౌకర్యాలు లేక దారిలోనే ప్రసవిస్తున్న ఘటనలు చాలా బాధాకరం అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఫీడర్ అంబులెన్సులు, ఇతర అంబులెన్సులు ప్రతి గిరిజన ప్రాంతంలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో ఐటీడీఏలో ఎన్ని అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయో సమీక్షించారు. అదే విధంగా గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు గిరిజనులకు అందేలా చూడాలని ఐటీడీఏ పీఓలకు మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

# ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు జగన్‌రెడ్డే కారణం

- గంజాయి, డ్రగ్స్‌తో యువతను సైకోలుగా మార్చాడు
- ఐదేళ్ల పాలనలో 2 లక్షల నేరాలు జరిగితే నోరుమెదిపారా?
- శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా?
- బాధితులను ఏనాడైనా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం
- కరపత్రిక సాక్షిలో అబద్ధపు రాతలు మానుకోవాలని హితవు



మంగళగిరి(చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదపని జగన్‌రెడ్డి ఇప్పుడు చంద్రబాబును వేలెత్తి చూపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిప డ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేదు, శాంతి భద్రతలు క్షీణించా యని పెడబొబ్బలు పెడుతున్న జగన్‌రెడ్డికి అసలు శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఎన్‌సీఆర్‌బీ ప్రకారం ఒక్క 2022 లోనే మహిళలపై 25,503నేరాలు జరిగాయి. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా ఏపీలో జగన్ పాలనలో 96.2 శాతం నమోదయ్యాయి. ఐదేళ్ల ఆయన పాలనలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో నాశ నం చేసి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చాడు. అఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన హెరాయిన్, బ్రెజిల్ నుంచి వచ్చిన మాదక ద్రవ్యాల కంటైనర్ పట్టుబడడం, దీని వెనుక జగన్ బినామీ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నాడనేది జగ మెరిగిన సత్యమన్నారు. డ్రగ్స్, గంజాయితో యువత భవితను నిర్వీర్యం చేసిన జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు ను ఆడిపోసుకోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో మృగాళ్లుగా మారిన మగాళ్ల వల్ల 2027 మంది మహిళల హత్యలు, వేలాదిమంది మహిళలపై అత్యాచారాలకు గురయితే ఒక్క రోజూ స్పందించలేదని మండిపడ్డారు. ఇప్పుడు విజిటింగ్ ప్రొఫెసర్‌లా బెంగ ళూరు నుంచి రాష్ట్రానికి వస్తూ చంద్రబాబును విమ ర్శించటం సిగ్గుచేటు. మీ హయాంలో ఒక్కసారైనా ప్రెస్‌మీట్ పెట్టి మహిళలకు అండగా ఉంటామని చెప్పావా జగన్‌రెడ్డి? పిన్నమ్మ తాళి తెంచిన నేరస్తులను కాపాడుతున్న సైకో జగన్ ఆడబిడ్డలకు ఏమి అండగా ఉంటాడని ధ్వజమెత్తారు.

### మహిళలకు రక్షణగా కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక టీమ్‌లను ఏర్పా టు చేసింది. శిక్షిస్తారనే భయంతో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. చీరాలలో యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై చంద్రబాబు డీజీపీతో స్వయంగా మాట్లాడటమే కాకుండా హెూంమంత్రిని చీరాల పంపించారు. 48 గంటల్లో నిందితులను అరెస్టు చేశారు. పుంగనూరులో అస్పియా మృతి కేసులో 12 పోలీసు బృందాలు పనిచేసి నిందితులను అరెస్టు చేశారు. హెూంమంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. పాప తండ్రితో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. సత్య సాయి జిల్లాలో జరిగిన అత్తా, కోడళ్లపై అత్యాచార ఘటనలో ఆరుగురు నిందితులను అరె స్టు చేశారు. బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలో నిందితుడు విఘ్నేష్‌ను 24 గంట ల్లోనే పట్టుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఘటనలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిర్ణీత సమయంలోనే నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలిస్తున్నారు. ఏనాడైనా జగన్‌రెడ్డి మహిళల భద్రత గురించి డీజీపీతో మాట్లాడారా? హెూంమంత్రిని ఏనాడైనా ఘటనా స్థలానికి పంపించారా? జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏమి చర్యలు తీసుకున్నారో చర్చకు సిద్ధమా? గోరంట్ల మాధవ్, విజయసాయిరెడ్డి, దువ్వాడ, అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్ లాం టి వాళ్లను పక్కన పెట్టుకుని మీరు చంద్రబాబును విమర్శిస్తున్నారా? లేని దిశా చట్టం పేరుతో ఉత్తుత్తి హడావిడి చేసిన జగన్‌రెడ్డి బాధిత మహిళలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు.

### నేరాలు, ఘోరాలకు కేరాఫ్ జగన్‌రెడ్డి

జగన్‌రెడ్డి ఇంటి సమీపంలో ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకట రెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్టు చేయకుండా చోద్యం చూసిన ఆయనకు ఇప్పుడు మహిళల రక్షణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. ఆయన పాలనలో ఆగస్టు 15న రమ్య అనే ఎస్సీ యువతిని నడిరోడ్డుపై యువకుడు నరికి చంపినప్పుడు మాట్లాడలేదేం? జగన్‌రెడ్డి సొంత నియో జకవర్గంలో దళిత మహిళ నాగమ్మ అత్యాచారానికి గురైతే పట్టించుకోకపోగా ప్రశ్నిం చిన టీడీపీ దళిత నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించాడు. ఒక ఎమ్మెల్యేగా కూడా జగన్‌రెడ్డి అనర్హుడు. మహిళ లకు రక్షణ కల్పించటంలో ఘోరంగా విఫలమైన జగన్ రెడ్డి నేడు చంద్రబాబు పరిపాలన గురించి మాట్లాడటం సిగ్గుచేటు. జగన్‌రెడ్డి హయాంలోనే ఏపీ నేరాలు, ఘోరాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అతిపెద్ద నేరస్తుడైన ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీని నేరస్తుల సామ్రాజ్యంగా మార్చాడని ధ్వజమె త్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు స్వేచ్ఛ లభించింది. ఎవరైనా మహిళల పట్ల తప్పు చేయాలంటేనే భయపడుతున్నారు. ఎక్కడైనా అఘాయిత్యాలు జరిగినా క్షణాల్లో పోలీ సులు వాలిపోయి నిందితులను అరెస్టు చేస్తున్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళా రక్షణకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం. రాష్ట్రంలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయి. ప్రజలు ప్రశాం తంగా ఉన్నారు. కరపత్రిక సాక్షిలో అబద్ధపు రాతలు మానుకోవాలని హితవుపలికారు.

# జగన్‌రెడ్డి పాలనలో నేరాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

## మైనార్టీలు, మహిళలపై నేరాలు-ఘోరాలు

జగన్‌రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. నిత్యం ఎక్కడో చోట హత్యలు, అత్యాచారాలు షరా మామూలుగా జరిగాయి. ఎక్కడా లా అండ్ ఆర్డర్ లేదు. ఈ ఘటనల వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దంపట్టింది. అయినా జగన్ మాత్రం ఏరోజూ వారిని వారించిన దాఖలాలు లేవు. ప్రజలకు అండగా ఉంటామన్న ధైర్యం ఇవ్వాల్సిన నాయకుడే నిరం తరం భయపడే స్థాయికి ఈ రాష్ట్రాన్ని తీసుకెళ్లాడు. మహిళల భద్రత కోసం చట్టం కాని చట్టం తీసుకొచ్చిన జగన్... దిశ యాప్ పేరుతో మహిళలను వంచించాడు. అది ఏ స్థాయిలో అంటే అప్పటి హెూంమంత్రి మేకతోటి సుచరితతోనే దిశ చట్టం ద్వారా మూడు ఉరిశిక్షలు, 20 జీవిత ఖైదీలు అమలు చేశామని అబద్ధాలు చెప్పించి అభాసు పాలయ్యారు. తప్పు చేసిన వారిని వెనకేసుకురావడంతో వైసీపీ నాయకులు ఉన్మాదు లుగా పెట్రేగిపోయారు. ఆయా వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలతో యథేచ్ఛగా రెచ్చిపోయారు. కొంతమంది పోలీసు అధికారులు వారి అడుగులకు మడుగులొత్తి ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టారు. వేధింపులకు దిగటమే పనిగా పెట్టుకున్నారు. మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, బాలికలు, చిన్నారులపై ఎన్నో అఘాయిత్యాలు చేశారు. ప్రశ్నించిన వారిపై దాడులతో ఉక్కుపాదం మోపి రాక్షస పాలన సాగించారు.

జగన్‌రెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో యువతిపై ఒక ఉన్మాది గంజాయి మత్తులో అత్యాచారం చేస్తే స్పందించే దిక్కులేదు. నాడు నోరు మెదపని జగన్‌రెడ్డి నేడు మహిళల రక్షణ ఏమైందంటూ ప్రేమ ఒలకబోయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రతిపక్షంలో ఉంటేనే మహిళల రక్షణ గుర్తుకొస్తుందా? యావత్ మహిళాలోకం



ఆలోచించాలి. జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. వైసీపీ హయాంలో 2,087 మంది మహిళలను పొట్టనపెట్టుకున్నారు. మహిళాపై దాడుల్లో 2019-24 మధ్య కాలంలో ఏపీని నెంబర్‌వన్ స్థాయికి తీసుకెళ్లి రాష్ట్ర పరువును దిగ జార్చారు. మహిళలు రోడ్డుపైకి రావడానికే వణికిపోయే స్థితికి తెచ్చారు. నేడు మహిళ ల రక్షణ, శాంతిభద్రతలు అంటూ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే. వైసీపీ పునాదులే నేరాలు, ఘోరాలు. నాడు పదుల సంఖ్యలో మైనార్టీ మహిళలు చనిపోయినా ఏనాడు స్పందించని జగన్‌రెడ్డికి నేడు లా అండ్ ఆర్డర్, మహిళల రక్షణ గురించి మాట్లాడే అర్హత ఉందా?

మీ ఐదేళ్ల పాలనలో మైనార్టీలపై దాడులు, వారి ఆస్తుల విధ్వంసం, ఆక్రమణలు కోకల్లలుగా జరిగాయి. కానీ మైనార్టీ మంత్రిగా వ్యవహరించిన అంజాద్ బాషా ఏరోజూ స్పందించలేదు. జగన్ అధికారంలోకి వచ్చీ రాగానే పల్నాడు జిల్లా దాచేపల్లి లో ఆరేళ్ల మైనార్టీ బాలికపై 21 ఏళ్ల మహేష్‌రెడ్డి అనే యువకుడు అత్యాచారం చేస్తే నిస్సిగ్గుగా తన సామాజికవర్గానికి చెందిన వాడని అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ బాలిక తల్లిదండ్రులు నాడు చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళితే తూతూ మంత్రంగా ఆ ఉన్మాదిని అరెస్టు చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో అతని వయసు మైనర్ అని నమోదు చేయించి వదిలేసిన దుర్మార్గులు మీరు కాదా?

చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన మైనార్టీ బాలిక మిస్బా మృతి ముమ్మాటికీ వైసీపీ నాయకుల హత్యే. టెన్త్ క్లాస్‌లో తన కుమార్తెకు పోటీగా ఎక్కడ స్కూల్ ఫస్ట్ వస్తుందోనన్న అసూయతో వైసీపీ నేత సునీల్‌కుమార్ ద్వేషం పెంచుకుని ఆ స్కూలు నుంచి అకారణంగా పంపించేందుకు ప్రిన్సిపాల్ మీద ఒత్తిడి తీసుకురావడం, తోటి విద్యార్థుల ముందు మిస్బాను అవహేళన చేయడంతోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై జగన్ స్పందించలేదు సరికదా బాధ్యులపై ఎటువంటి చర్యలకు ఆదేశిం చలేదు. నంద్యాలలో ఆటో డ్రైవర్ అబ్దుల్ సలాం కుటుంబం రైలు కిందపడి ఆత్మహ త్య చేసుకున్న సంఘటన యావత్ దేశాన్నే ఉలిక్కిపడేలా చేసింది. బంగారు షాపులో జరిగిన దొంగతనంలో అబ్దుల్ సలాంకు సంబంధం లేకపోయినా పోలీసులు తప్పుడు కేసు పెట్టి వేధించడంతో మనస్తాపానికి గురైన అబ్దుల్ సలాం...తన కుటుంబంతో సహా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా జగన్ పాలనలో 11 మంది మైనార్టీలను పొట్టనపెట్టుకున్నాడు. 54 మంది మైనార్టీలపై వైసీపీ నాయకులు దాడు లు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. ఇన్ని ఘోరాలకు కారణమైన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చాడు. మైనార్టీల ఆస్తులను దోచుకున్నారు. వైసీపీ యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నా వారించకపోగా ప్రోత్సహించింది నిజం కాదా?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సామాజిక భద్రత కు పెద్దపీట వేయడంతో పాటు వారి ఆస్తుల రక్షణకు కృషి చేస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. బద్వేల్‌లో ఇంటర్ మైనార్టీ విద్యార్థినిపై జరిగిన ప్రేమోన్మాది దాడిలో దోషులకు శిక్షపడేలా ప్రభుత్వం వేగంగా స్పందించింది. నిందితుడిని శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపడతామని, నేరస్థుడికి మరణ శిక్షపడేలా చూడాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సైతం స్పం దించి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మహిళల జోలికి వస్తే వారికి అదే చివరిరోజు అవుతుందని ఇప్పటికే చంద్రబాబు హెచ్చరించిన విష యం గుర్తుండే ఉంటుంది. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి ఏనాడైనా ఇలా స్పందించారా? గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా ఉందని చెప్పడానికి బద్వేల్ ఘటనే ఒక ఉదాహరణ. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులు న్యాయం కోరితే వారిపైనే తిరిగి తప్పుడు కేసులు పెట్టి వేధించారు. ఇది జగన్ సైకో పాలనకు నిదర్శనం. బాధితులను ఆదుకుని వారికి సత్వరమే న్యాయం, ఆర్థిక సాయం చేయడమే కూటమి ప్రభుత్వ నైజం.

- ఎస్.పి.సాహెబ్,
సీనియర్ అనలిస్ట్

# నీది కదా.. రూల్ ఆఫ్ లా'లూచీ!

రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, మహిళలకు, బాలికలకు రక్షణ లేదని, 'చంద్రబాబూ.. ఇదేమి రాజ్య'మంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి ప్రశ్నించడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించిన ట్లుంది. శాంతి భద్రతలు, మహిళల రక్షణపై తాను మాట్లాడితే ప్రజలు ఏమన్నా అనుకొంటారేమోనన్న ఇంగితం లేకుండా బరితెగించి అబద్ధాలు మాట్లాడటం జగన్‌రెడ్డికే చెల్లింది. సొంత ఏజెండాతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు. తాలిబన్లను తలపించిన జగన్ రాజ్యంలో ఎవ్వరికి రక్షణ లేకుండా పోయింది. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారమైనట్టు.. అరాచకుడికి అధికారమిస్తే అరాచకంతోనే రాజ్యమేలిన జగన్‌రెడ్డి సిగ్గులేకుండా ప్రవచనాలు వల్లిస్తున్నాడు. జగన్ ఐదేళ్ల పాలన.. ఆంధ్రప్రదేశ్ మహిళలపై అత్యాచారాలకు, అఘా యిత్యాలకు ఆస్కారమిచ్చింది. జగన్ జమానాలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. 22,278 మహిళల మిస్సింగ్ కేసులు, 9మంది బాలికలపై యాసిడ్ దాడులు నమోదుకాగా, 32మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, 3,372 మందిపై దాడులు, లెక్కలేనన్ని గ్యాంగ్‌రేప్‌లు చోటుచేసుకున్నాయంటూ.. జగన్ పాలన ఏతీరున సాగిందో, మహిళలకు ఏపాటి భద్రతనిచ్చారో అర్థం చేసుకోవచ్చు. జగన్ పాలనలో దుశ్శాసన సంతతి వికృతరూపం దాల్చి మహిళల జీవితాలు కొడిగట్టి పోవడమే కాదు, మహిళల భద్రత గాలిలో దీపమైంది.

జగన్ పాలనలో మహిళల మానాభిమానాలకు రక్షణ కరవవ్వడం దాచేస్తే దాగేది కాదు. ఆయన పాలనలో మహిళలపట్ల మానవమృగాలు కర్కోటకంగా వ్యవహరించిన ఉదంతాలు లెక్కలేనన్ని. మహిళలపై అఘాయిత్యాలు జరగని రోజంటూలేదు. మహిళలకు రక్షణ కరువైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అపఖ్యాతి మూటకట్టుకొన్నది. రెక్కాడితేగాని డొక్కాడక.. బతుకుదెరువు కోసం బయటికొచ్చిన మహిళలపై మానవ మృగాలు విరుచుకు పడిన పరిస్థితులను ప్రపంచమంతా చూసింది. జగన్ పాలనలో ఆఫీసులకు వెళ్ళిన మహిళలు, కూలి పనులను వెళ్ళిన పేద మహిళలు క్షేమంగా ఇంటికి వస్తారన్న నమ్మకం లేదు. గుడిలో, బడిలో, బంధుమిత్రుల ఒడిలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, రైల్వే స్టేషన్లలో, చివరకు ఇంట్లో కూడా జగన్ హయాంలో మహిళలకు రక్షణ లేదు. పసి నలుసులు నుంచి ముసలివారి వరకు ఎవరికీ భద్రత లేని భయానక వాతావరణం నెలకొన్నది. పశువాంఛతో తెగపడిన కీచక సంతతి పీచమణిచే ప్రయత్నం జరగలేదు.

హత్యాచారాలు నిత్యకృత్యంగా జరిగినా.. హత్యాచారాలే జరగలేదని జగన్‌రెడ్డి నీలిమీడియా అవాస్తవాలను వల్లెవేయడం ప్రజలు చూడంది కాదు. అత్యాచారాలు అనుకోకుండా జరుగుతుంటాయని, పిల్లలు పెంపకంలో తల్లుల లోపవుందని ఆనాటి మహిళా హోంమంత్రి మాటలు యావత్తూ మహిళాలోకాన్ని కించపరిచాయి. మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను తల్లుల పెంపకంపై నెట్టి తప్పించుకొన్న విషయం జగన్‌రెడ్డి గుర్తు తెచ్చుకోవాలి. ఆయన జమానాలో మహిళలకు రక్షణ అన్నది ఒక ప్రధాన సమస్యగా మారినందుకు సిగ్గుపడాలి. అభివృద్ధి అడుగంటి.. మానభంగాలపర్వంలో ఏపీ పరుగులు తీసింది జగన్ పాలనలోనే. దిశ ఘటన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దారుణాలు జరగనివ్వబోనంటూ జగన్‌రెడ్డి చేసిన హడావుడి అంతాఇంతా కాదు. ఆ సందర్భంగానే దిశ బిల్లు, దిశ పోలీసు స్టేషన్లు, దిశ వాహనాలు, దిశ యాప్‌లంటూ చేసిన ప్రచారార్భాటం తప్ప ఆకృత్యాలను అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టలేదు. తాను మహిళోద్ధరణ కోసమే జన్మించినట్టు బిల్డప్ ఇచ్చారు. ఆ దిశ బిల్లు అసలు చట్టరూపం దాల్చలేదంటే జగన్ చిత్తశుద్ధి ఏపాటిదో ప్రజలు గ్రహించారు కనుకే.. గడచిన ఎన్నికలలో అలాంటి ఫలితాన్నిచ్చారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే 20 రోజుల్లో దోషులను నిర్ధారించి శిక్షలు వేస్తామని అసెంబ్లీలో డప్పు కొట్టుకున్నారు. కానీ దిశ బిల్లును కేంద్రానికి పంపితే తిరుగుటపాలో వెనక్కి వచ్చిన విషయం జగన్ జ్ఞప్తికి తెచ్చుకోవాలి. గత సర్కారు సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హడావుడిగా పెట్టిన బిల్లు అపహాస్యం పాలైంది. దిశా బిల్లు చట్టరూపం దాల్చకుండానే చట్టం చేసేసామని, దాని కింద శిక్షలు కూడా పడ్డాయని ఊదరగొట్టి మహిళలను మభ్యపెట్టిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిదే.

రాష్ట్రాన్ని క్యాసినోలు, పబ్‌లు, జూదాలు, అర్ధనగ్న ప్రదర్శనలకు వేదిక చేయడంతో.. మహిళాలోకం సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. ఆడబిడ్డలకు రక్షణగా నిలవాల్సిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలూ, ముఖ్యమంత్రి నిందితులకు అండగా నిలిచారు. మహిళల రక్షణపై ప్రభుత్వం దృష్టిపెట్టని కారణంగా ఆంధ్రప్రదేశ్ మహిళలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు అడ్డాగామారి రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్ అయింది. జగన్ మాటిమాటికీ నా అక్కచెల్లెమ్మలు అంటూ బులిపించారు తప్ప, మరి అక్కచెల్లెమ్మలపై నిత్యం జరిగిన అఘాయిత్యాలపై మాత్రం నోరు విప్పలేదు. మహిళలు, దళిత, గిరిజనులమీద అత్యాచారాలు, హత్యలు, దాడులు అరికట్టడంపై శ్రద్ధ పెట్ట లేదు. ఇంటాబయటా మహిళలకు భద్రత కల్పించడంలో జగన్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నది చరిత్ర చెప్పే సత్యం. కోనసీమ జిల్లాలో 12 ఏళ్ల బాలికపైన ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో ఎనిమిదేళ్ల ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారు. విజయవాడలో యువతిని 11 కత్తిపోట్లు పొడిచి చంపారు. తన నివాసం సమీపంలో సీతానగరంలో యువతిపై అత్యాచారానికి పాల్పడితే.. కనీసం స్పందించని జగన్‌కు.. మహిళల రక్షణపై మాట్లాడే అర్హత ఉన్నదా? అమరావతి ఉద్యమంలో మహిళా రైతులని చూడకుండా కేసులు పెట్టడం, పోలీసులతో గొడ్లను బాదినట్లు బాధించడం, మహిళలను జుట్టుపట్టి ఈడుస్తూ పోలీసు వాహనాల్లో కుక్కడం, బూటుకాళ్లతో తన్నించడం, చున్నీలతో మహిళల గొంతు బిగించడం, మెడలో మంగళసూత్రాలు లాగేయడం, గోళ్ళతో రక్కడం, పెయిడ్ ఆర్టిస్టులని చులకన చెయ్యడం, నోటితో చెప్పలేని, రాయలేని విధంగా పోలీసులు దుర్భాషలాడుతున్నా పట్టించుకోక పైశాచిక ఆనందం పొందిన జగన్‌రెడ్డికి.. మహిళ రక్షణ గురించి మాట్లాడే అర్హత ఉందా? అమరావతి మహిళలపై సాగిన దౌర్జన్యకాండ దేశంలో ఎక్కడన్నా జరిగిందా? మీకు మహిళలపట్ల చిత్తశుద్ధి తప్ప. చిత్తశుద్ధి ఉందా? అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అమరావతి మహిళలు కనక దుర్గమ్మను దర్శించుకోవడానికి బయలు దేరితే.. మహిళలపైకి దుస్సాహసులను ఉసిగొల్పి మహిళల రక్తం కళ్ల చూసిన చరిత్ర మీది కాదా జగన్మోహన్ రెడ్డి?

తాలిబన్లను తలపించిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై ఇష్టానుసారం దాడులకు తెగబడి ఎస్సీలు 192, ఎస్టీలు 58మంది హత్యకు గురైన విషయం గురివింద జగన్ గుర్తు తెచ్చుకోవాలి. మీ వేధింపులు తాళలేక అబ్దుల్ సలాం కుటుంబం మొత్తం రైలుకింద పడి ఆత్మహత్య చేసుకొన్న ఘటనకంటే ఘోరమైనది రాష్ట్రంలో మరొకటి ఉందా జగన్‌రెడ్డి? ఇన్ని సంఘటనలు జరిగితే ఏనాడైనా ఒక్క బాధిత మహిళను, బాధితు కుటుంబాన్ని పరామర్శించారా? ఒక్క ఘటననైనా ఖండించారా? ఒక్కరిపైనైనా చర్యలు తీసుకున్నారా? నరసరావుపేటలో వక్ఫ్ ఆస్తులను కాపాడాలని కోరిన ఇబ్రహీంను నడిరోడ్డుపై చంపింది వైసీపీ కాదా? మీ వైసీపీ నాయకుడు కూతురు కంటే చదువులో ముందంజలో ఉందని పలమనేరులో బాగా చదివే టెన్త్ స్టూడెంట్ మిస్బాను వేధించడంవల్లే ఆత్మహత్య చేసుకోలేదా? తన సోదరిని ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు టెన్త్ విద్యార్థిని పట్టపగలు పెట్రోలు పోసి తగులబెట్టింది మర్చిపోయావా జగన్ రెడ్డి? నెల్లూరులో సామూహిక అత్యాచారం, ఏలూరులో యాసిడ్ దాడి, పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపడం, మాస్కులు అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లి చనిపోయేలా చెయ్యడం, ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టించడం, వైసీపీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేయ్యడం.. ఇవన్నీ మీ పాలనలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగమా? దళితులు, బీసీలు, మైనార్టీలపై దాడులు చేసినా, మహిళలపై దురాగతాలకు పాల్పడినా, శిరోముండనాలు చేసినా చర్యలు లేవు. వారు బిక్కు బిక్కు మంటూ బతకాల్సిన పరిస్తితి. ఇండియన్ పీనల్ కోడ్‌ను వైసీపీ పీనల్‌కోడ్‌గా మార్చి, రాజ్యాంగాన్ని, దానిపై చేసిన ప్రమాణాన్ని కాలరాసి, ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను నుగ్గునుగ్గు చేసి.. తాత, తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలతో నరహంతక పాలన చేసిన జగన్‌రెడ్డికి రూల్ ఆఫ్ లా, మహిళల రక్షణపై మాట్లాడటానికి సిగ్గు అనిపించడం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- నీరుకొండ ప్రసాద్

# గోబెల్స్‌కు గురువు.. జగన్!

ప్రజల జీవన విధానాన్ని అనునిత్యం ప్రభావితం చేసే వైద్యరంగాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి.. కూటమి పాలనలో ప్రజారోగ్యం కుప్పకూలిందంటూ అసత్యాలను తెరపైకి తేవడం గోబెల్స్ ప్రచారమే. గడిచిన ఐదేళ్లలో వైద్యరంగాన్ని ఉద్ధరించామని హరికథా కాలక్షేపం చేసిన జగన్‌రెడ్డి, ప్రజారోగ్యమే పరమావధిగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనమే. మెడికల్ కాలేజీలు పేరుతో కనికట్టు చేసి.. కేంద్ర నిధులను దారి మళ్లించిన జగన్‌రెడ్డికి వైద్యరంగం గురించి మాట్లాడే అర్హత లేదు. గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.514 కోట్ల నిధులు దారి మళ్లించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాదా? ప్రచారపిచ్చితో కేంద్ర ప్రాయోజిత పథకాలపై కేంద్రం లోగో, ప్రధాని ఫోటో వేయకుండా.. వైద్య ఆరోగ్యశాఖకు రావాల్సిన రూ.1500 కోట్లకు గండి కొట్టడం ప్రజారోగ్యంపట్ల జగన్ నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా? జాబ్ క్యాలెండర్ పేరిట హడావుడి చేసి వాస్తవంలో వైద్య ఉద్యోగాల భర్తీ గాలికొదిలేయడమేనా ఆరోగ్య విప్లవమంటే? ఐదేళ్లు ఆరోగ్యశ్రీ అద్భుతమని అరచేతిలో వైకుంఠం చూపించిన జగన్ రెడ్డి... నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.2500 కోట్లు బకాయిలు పెట్టాడు. ఆ బిల్లులు ప్రజా ప్రభుత్వం క్లియర్ చేస్తోంది. మరి దీనికేం సమాధానం చెప్తావ్ జగన్‌రెడ్డీ? నేడు రాష్ట్రంలో డయేరియా ప్రబలి మరణాలు సంభవించడానికీ జగన్‌రెడ్డే కారణం. ఎక్కడా పైప్‌లైన్లు వేయకుండా నిధులన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్లించడం వల్లే నీరు కలుషితమై ప్రజలకు ఈ కష్టాలు దాపురించాయన్నది కళ్లముందు కనిపిస్తోన్న వాస్తవం.

నాడు-నేడు కింద రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని డబ్బాలు కొట్టుకుని.. వాస్తవంలో ప్రభుత్వాసుపత్రుల నిర్వహణ అధ్వానంగా మార్చారు. వైసీపీ ప్రచారార్భాటం చేసిన ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేదు. హెల్త్ హబ్‌లు ఉత్తుత్తి హబ్‌లుగా మారాయి. పీహెచ్‌సీలను నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యాన్ని దూరం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష పబ్లిసిటీ స్టంట్‌గా మార్చారు. సీఎంఆర్‌ఎఫ్‌ను కోమాలోకి నెట్టేశారు. 108, 104 ఉద్యోగులకు వేతన చెల్లింపులకు మనసు రాలేదు కానీ, అంబులెన్స్ కొనుగోళ్ల పేరుతో రూ.307 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. పీహెచ్‌సీలను నిర్వీర్యం చేసి గ్రామీణులకు మెరుగైన వైద్యాన్ని దూరం చేశారు. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించడంలో దేశవ్యాప్తంగా ఏపీని 23వ స్థానానికి దిగజార్చిన జగన్‌రెడ్డి.. ఎన్డీయే పారదర్శక పాలనా విధానాలపై అసత్యాలు ప్రచారం చేయడం -జగన్ నైతిక పతనానికి పరాకాష్ట. సీఎం చంద్రబాబు మునుపటి ప్రభుత్వ హయాంలో (2017-18) నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం వైద్యరంగం అభివృద్ధిలో ఏపీది 4వ స్థానం. అదికాస్తా -జగన్ జమానాలో సర్కారు నిర్లక్ష్యం కారణంగా 10వ స్థానానికి పడిపోయింది. ఇదీ వైద్యరంగాన్ని జగన్ అద్దరించిన తీరు. తాను చేస్తున్న విష ప్రచారాలు జనం పట్టించుకోవడం లేదన్న వాస్తవాన్ని జగన్ ఇప్పటికైనా గ్రహించాలి. ప్రజలు అభివృద్ధి మాత్రమే కోరుకుంటున్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే ఎన్డీయే ప్రభుత్వం ముందున్న కర్తవ్యం. జగన్‌రెడ్డి చేసిన తప్పులను సరిదిద్ది ప్రతి ఒక్కరికీ మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

-భారతి,
అనలిస్ట్

## రుషికొండ నిర్మాణాలు పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విశాఖపట్నం (చైతన్యరథం): విజయనగరం జిల్లా గుర్ల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం విమానాశ్రయానికి వస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రుషికొండపై గత ప్రభుత్వం రాజ భవంతుల తరహాలో చేసిన నిర్మాణాల ను పరిశీలించారు. గత ప్రభుత్వంలో సుమారు రూ.600 కోట్లు ఖర్చు చేసి మరీ నిర్మించిన ఈ భవనాలు ఎన్నికల ముందు ఎవరూ చూడటానికి కూడా అప్పటి ప్రభుత్వం అనుమతించలేదు. ఎన్నికల ముందు విశాఖపట్నం పర్యటనలో పలుమార్లు పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలెస్ గురించి ప్రస్తావించారు. సోమవారం అదే మార్గంలో వస్తున్న ఉప ముఖ్యమంత్రి.. రుషికొండ ప్యాలెస్‌ను ఒకసారి పరిశీలించాలని భావించి లోపలకు వెళ్లారు. 7 అతి పెద్ద భవనాలను నిర్మించిన తీరును పవన్‌కి విశాఖ ఎంపీ ఎం.భరత్ వివరించారు. ప్యాలెస్ పరిసరాలను, సీ వ్యూ పాయింట్‌ను బయట నుంచే చూసిన పవన్ కళ్యాణ్ అక్కడ పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారితో ఫోటోలు దిగారు. భవనాల ఎత్తు, వాటి విస్తీర్ణం, వాటి మార్కెట్ ధర వంటి విషయాలను, అలాగే న్యాయ పరమైన అంశాలను పవన్ కళ్యాణ్‌కి యల మంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, విశాఖ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వివరించారు. సుమారు 30నిమిషాల పాటు రుషికొండ ప్యాలెస్ పరిసరాలను పరిశీలించిన అనంతరం అక్కడి నుంచి విమానాశ్రయానికి పవన్ బయలుదేరారు.

# బుడమేరు గండ్లు పూడ్చివేతకు యుద్ధ ప్రాతిపదికన పనులు



### సీఎం చంద్రబాబుని కలసిన శాసనసభ్యులు కృష్ణప్రసాద్

అమరావతి (చైతన్యరథం): మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ బుడమేరుకు పడిన గండ్లు గురించి, బుడమేరు ఆధునికీకరణ, వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి వరద నీటి మళ్లింపు, ఆకస్మిక వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వివరించారు. గత సెప్టెంబర్ నెలలో వరదల కారణంగా మైలవరం నియోజకవర్గంలోని దాదాపు 54 చెరువులకు పైగా కరకట్టలు తెగి చాలా గ్రామాలను వరద నీరు ముంచెత్తిందన్నారు. దీని కారణంగా నియోజకవర్గంలో సామాన్య ప్రజలతో పాటు రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. బుడమేరు ముంపు గురించి శాశ్వత పరిష్కారం కోసం తక్షణమే ఆధునీకరణ పనులు చేపట్టాలని, అలాగే మైలవరం నియోజవర్గంలో చెరువులు కరకట్టల మరమ్మత్తులు, రహదారుల అభివృద్ధి గురించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. మైలవరం నియోజకవర్గంలో ఆకస్మిక వరదల కారణంగా ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ రహదారులు కూడా పూర్తిగా అధ్వాన్నంగా తయారయ్యాయని, చాలా చోట్ల గోతుల మయంగా మారాయని, వంతెనలు కూడా ధ్వంసం అయ్యాయని అన్నారు. అప్రోచ్ రోడ్లు కొట్టుకుపోయాయని, వాటిని కూడా తక్షణమే మరమ్మతులు చేయటంతో పాటు పునః నిర్మించాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు తక్షణమే ఆయా శాఖల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి, చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలపై స్పందించిన సీఎం చంద్రబాబుకి శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాత ఎంపీడీవో కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- అధికారులకు, ప్రజలకు సౌకర్యవంతంగా భవన నిర్మాణం



చంద్రగిరి (చైతన్యరథం): ప్రజలకు అందుబాటులో, బస్టాండ్ సమీపంలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయం స్థలాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. భవన నిర్మాణాన్ని అధికారులకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా విలాసవంతమైన గదులు సౌకర్యవంతంగా భవన నిర్మాణం ఉండాలని త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో పాత ఎంపీడీవో భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయా న్ని వేరొక చోట తాత్కాలిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి దిశగా పనిచేస్తున్నారు. నాలుగు సంవత్సరాలకు పైగా నిర్మాణానికి నోచుకోని పాత ఎంపీడీవో స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ ప్లాన్ ఎమ్మెల్యేకు అధికారులు చూపించారు. పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం జరిగిందని త్వరగా పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఇక్కడ కార్యాలయం ఉంటే బస్టాండ్ సమీపంలో ఉండడంతో ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఏ అవసరం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

## నూతన బస్ సర్వీస్‌లను ప్రారంభించిన వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం) : చుట్టుపక్కల గ్రామాలకు విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం సాయంత్రం వేళలలో బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రామచంద్రపురం నుంచి ఇచ్ఛాపురం వయా విశాఖపట్నం వెళ్లే మూడు 40 సీట్లు గల అల్ట్రా డీలక్స్ బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం రామచంద్రపురం నుంచి ఇచ్ఛాపురం వరకు మూడు 40 సీట్లు గల ఆర్టీసీ బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బస్సులు ఉదయం, సాయంత్రం వేళలో రామచంద్రపురం నుంచి బయలుదేరుతాయన్నారు. రామచంద్రపురం నుంచి భద్రాచలంకి ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రజల నుంచి అర్జీలు వస్తున్నాయని.. సంబంధిత విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సర్వీసును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రామచంద్రపురం వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు రాత్రి సమయాలలో బస్సులు, ఆటోలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి వచ్చిన నేపథ్యంలో అతి త్వరలో వియస్ ఎం కాలేజీ నుంచి చుట్టుపక్కల గ్రామాలకు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. రాబోయే రోజుల్లో రామచంద్రపురం నుంచి సుదూర ప్రాంతాలకు మరిన్ని బస్సు సర్వీసులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీటీఓ. శ్రీనివాసరావు, డి.ఎంభాస్కర్, విజిలెన్స్ అధికారి రామారావు, ఎంఎఫ్ రవిబాబు, రామచంద్రపురం డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ప్రజలకే కాదు.. వైసీపీ నాయకులకి నమ్మకం కలిగింది

### ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వంలో జగన్ పాలన ఆలోచన తీరుతో రాష్ట్ర ప్రజలు మాత్రమే కాదు... వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా విసిగిపోయారని టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. ఇటీవల విజయవాడను వరద ముంచెత్తిన సమయంలో సీఎం చంద్రబాబునాయుడు స్పందించిన తీరు, వైసీపీ ఎమ్మెల్యే జగన్ ప్రవర్తించిన విధానం చూసి వైసీపీ నాయకులు గుర్తించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే ప్రజల కష్టాలు తొలగుతాయని భావించి సెంట్రల్ నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు వైసీపీ వీడి టీడీపీలో చేరి ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపి కేశినేని శివనాథ్ సమక్షంలో 29వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీపతి, 61వ డివిజన్ కార్పొరేటర్ రమాదేవి, 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మలతో పాటు భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమం సోమవారం గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్ లో జరిగింది. వైసీపీ వీడి టీడీపీలో చేరిన ముగ్గురు కార్పొరేటర్లతో పాటు వీరికి మద్దతుగా వచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమా టీడీపీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు.

## శింగనమలలో టీడీపీ సభ్యత్వంపై అవగాహన కార్యక్రమం



శింగనమల (చైతన్యరథం) : జాతీయ టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్ పిలుపు మేరకు టీడీపీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఆరు మండలాల టీడీపీ నాయకులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ప్రసంగిస్తూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును పండగ వాతావరణం లాగా చేయాలని కోరారు. సభ్యత్వం కలిగిన ప్రతి ఒకరికి 5 లక్షల రూపాయల బీమా, అదే విధంగా మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# పచ్చని చెట్లు నరికిన గ్రామాల్లో.. మేము రోడ్లు వేస్తున్నాం

- నాలుగు నెలల్లో మేము సాధించిన ప్రగతి ఇదే
- పల్లె పండుగ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్
- మంత్రి సత్య కుమార్ సహకారంతో ప్రతి గ్రామంలో సమస్యలు తీరుస్తాం
- నన్ను గెలిపించినందుకు మీ రుణం తీర్చుకుంటా: మంత్రి సత్య కుమార్
- అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేస్తా.. ఎంపీ పార్థసారథి



ధర్మవరం (చైతన్యరథం): కక్షలతో పచ్చని చెట్లను నరికిన గ్రామాల్లో రోడ్లు వేయిస్తున్నామని.. నాలుగు నెలల్లో మా ప్రభుత్వం సాధించిన ప్రగతి ఇదేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముదిగుబ్బ మండల కేంద్రం, తాడిమర్రి మండలం ఏకపాదంపల్లి, అలాగే ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ బికే పార్థసారథి, జనసేన నాయకుడు మధుసూదన్‌రెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడు ప్రాంతాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... అరాచక పాలన చూసిన ధర్మవరం ప్రజలు.. ఇప్పుడు అభివృద్ధి పాలన అంటే ఏంటో చూస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల చేదు జ్ఞాపకాలను చెరిపివేసి.. గ్రామాల్లో పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో తాగునీటి సమస్య తీర్చేందుకు ఇప్పటికే అన్ని ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. మంత్రి సత్యకుమార్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని... ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లేడు బండ ప్రాజెక్టు విషయంలో బాధితులు అందరికీ న్యాయం చేస్తామని శ్రీరామ్ భరోసా ఇచ్చారు. తాడిమర్రి మండలంలో చెట్లు నరికే విష సంస్కృతి మనం చూసామని... దీనిని రూపుమాపేందుకు ప్రతి గ్రామంలోనూ మొక్కల పంపిణీ చేపట్టినట్లు గుర్తు చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే.. మళ్లీ ఇదే గ్రామాల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు వివరించారు. మంత్రి సత్య కుమార్ ధర్మవరం అభివృద్ధి విషయంలో ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని.. మనం ఇప్పటికే ఆయన దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లామని.. వాటన్నింటిని పరిష్కరిస్తారన్నారు. మరోవైపు జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారన్నారు. ఆయన వలనే ఈరోజు రాష్ట్రంలో గ్రామాలకు పండుగ వచ్చిందని అన్నారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఇక్కడి ప్రజలు గెలిపించాలని.. వారికి ఏ సమస్య వచ్చినా అది నా సమస్యగా భావిస్తానని అన్నారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని సత్యకుమార్ వ్యాఖ్యానించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేస్తానని ప్రకటించడం జరిగింది.

# గన్నవరం చెత్త డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి యార్లగడ్డ

## రూ.54 లక్షల విలువ కలిగిన చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గన్నవరం (చైతన్యరథం): చిరకాలంగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శాశ్వత పరిష్కారం చూపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలోనే అధికారులను, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ స్థానిక ప్రజలకు ఇబ్బందులను తొలగించారు. గత 10 ఏళ్లుగా చెత్త డంపింగ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. స్థానికులు చెత్త కారణంగా దుర్గంధం, దోమలతో తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారు. సోమవారం గన్నవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రూ.54 లక్షల జీపీ నిధులతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం పట్ల గన్నవరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను డంపింగ్ చేయడం కాకుండా జిందాల్ ఫ్యాక్టరీకి తరలించి విద్యుత్ ఉత్పాదనకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో డంపింగ్ యార్డ్ సమస్యను తాను గత 7 సంవత్సరాలుగా చూస్తున్నాని అన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత తాను శాసనసభ్యులుగా వచ్చిన తర్వాత జిల్లా



కలెక్టర్, డీపీఓతో మీటింగు ఏర్పాటు చేస్తే డంపును క్లియర్ చేస్తామని చెప్పారని స్థానిక టీడీపీ నాయకులు చెత్త డంప్ చేసే ప్రదేశాలను పరిశీలించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో డంప్‌ను తీయవద్దని చెప్పానని వెల్లడించారు. కొద్దిగా ఆలస్యం అయ్యిందని బీబీగూడెం గ్రామ ప్రజలకు క్షమాపణ చెప్తున్నానని శాశ్వత పరిష్కారం కోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చెత్త వెహికల్ రావడం ఆలస్యం అవ్వడం వల్ల రోడ్ల వెంబడి చెత్త పేరుకు పోయిందని ఇంత చిన్న సమస్యను గత పాలకులు నిర్లక్ష్యం చేసారని మండిపడ్డారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంతోమంది ప్రముఖులు వస్తుంటారని ఎయిర్ పోర్ట్ వద్ద ఇలాంటి పరిస్థితులు ఉంటే అధికారులు ఇలా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. హొసూరు మాదిరిగా మల్లవల్లి పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలకు గన్నవరం నియోజకవర్గంలో భూములు ఇస్తామని స్పష్టం చేశారు. వెయిటింగ్ లిస్ట్ లో వున్నా పారిశ్రామికవేత్తలకు కూడా నియోజకవర్గంలో భూములు కేటాయిస్తామని చెప్పారు. ఎయిర్ పోర్ట్ ఎదురుగా 150 కోట్ల విలువైన భూములను గత ప్రభుత్వం కబ్జా చేయాలనీ చూస్తే తాను కాపాడానని చెప్పారు. ఆ ప్రాంతంలో హైటెక్ సిటీ తరహాలో మినీ హైటెక్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు.




# పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేం

- అనుక్షణం ప్రజల కోసం పాటుపడే వ్యక్తులు పోలీసులు
- పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): పోలీసులు లేని సమాజాన్ని మనం ఎప్పటికీ ఊహించుకోలేమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో జరిగిన పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో, పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమరవీరులకు పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజలు ప్రశాంతంగా పడుకుంటున్నారంటే అది పోలీసులు ఉన్నారనే ధైర్యంతోనేనని ఆమె అన్నారు. విధినిర్వహణలో ఎన్ని కష్టాలు ఎదురైనా.. వారు వాటిని లెక్కచేయకుండా పనిచేస్తుంటారన్నారు. అందుకే మనమంతా ఇంత ప్రశాంతంగా జీవిస్తున్నామని సునీత అన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రాజకీయాలకతీతంగా పోలీసులు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని... ప్రజలకు రక్షణగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

## పల్లెల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని, పల్లెల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆదేశాలతో ఎన్ఆర్జీయస్ నిధులతో గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం సర్పంచ్ యడ్లపల్లి రాధికతో కలిసి శ్యామ్ చంద్ర శేషు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతుందన్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జజ్జవరపు తాతాజీ, నాయకులు ఎలికే ప్రసాద్, తడికల దావీదు, రాగాని రామకృష్ణ, ఎలికే తాతారావు, యాతం సుధీర్, తాళ్లూరి వెంకటేశ్వర రావు, రాగాని శ్రీను, తడికల మోహన్, దంసెల్లి సుబ్బారావు, తనిగడప రామకృష్ణ, శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎందరో పోలీసుల త్యాగాల ఫలమే మన సురక్షా సమాజం

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): నేడు మనమంతా భద్రంగా ఉంటోన్న సురక్షా సమాజం ఎంతోమంది పోలీసుల త్యాగాల ఫలమేనని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. పగలు రాత్రి అన్న తేడా లేకుండా 365 రోజులు, 24 గంటలు ప్రజల భద్రత కోసం అందుబాటులో ఉండే ఏకైక విభాగం పోలీస్ అని కొనియాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పోలీస్ ఉద్యోగమంటేనే ఒక సవాలు అన్నారు. ఒకపక్క శాంతిభద్రతలు పరిరక్షిస్తూనే.. మరోపక్క ప్రజలకు నిత్యం అండగా ఉన్నామనే భరోసా అందించాల్సి ఉంటుందన్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాలు ఇలా ఎక్కడ నివసించే ప్రజలకైనా ఏ ఆపద వచ్చినా వారికి వెంటనే గుర్తుకొచ్చేది పోలీసులే అని తెలిపారు. 24 గంటలు ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్నారని కొనియాడారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు చూపుతున్న చొరవ ప్రశంసనీయమైందని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వాటిని గౌరవించడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. గత ప్రభుత్వంలో వారి సంక్షేమం, అవసరాలను పూర్తిగా విస్మరించి నా... కూటమి ప్రభుత్వంలో తిరిగి పరిస్థితులు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఒత్తిళ్లు లేని పనివిధానం ద్వారా ప్రజలకు చేరువయ్యే అవకాశం కల్పిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా శాంతిభద్రతల పరిరక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి కూడా స్పష్టంగాఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# మనది మాటల ప్రభుత్వం కాదు "చేతల ప్రభుత్వం"

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు (చైతన్యరథం): మనది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం అర్ధవీడు మండలంలో రూ.1.25 కోట్లతో ముత్తుముల అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తుందని, మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే చేతల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలలో భాగంగా అర్ధవీడు మండలంలో రూ.1.25 కోట్ల అంతర్గత సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. మొహిద్దిన్ పురం గ్రామంలో రూ.35 లక్షలు, అర్ధవీడు గ్రామంలో రూ.50 లక్షలు, పాపినేనిపల్లె గ్రామంలో రూ.60 లక్షలతో ప్రారంభించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి గ్రామాల్లో శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దీఈ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ నరసయ్య, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం జొన్నాడ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లై ఓవర్ పనులపై జాతీయ రహదారి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు.

# దుగ్గిరాల మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## స్థానిక నాయకుల ద్వారా చెక్కులు అందజేసిన మంత్రి నారా లోకేష్



దుగ్గిరాల (చైతన్యరథం): అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సోమవారం అందజేశారు. దుగ్గిరాల గ్రామం రైలుపేటకు చెందిన జంపాల ఉమామహేశ్వరరావు(మహేష్)కు రూ.లక్షా 50 వేలు, గొడవర్రు గ్రామానికి చెందిన విశ్వనాథపల్లి దివ్యకు రూ.75,000/- వేల విలువైన చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీ కృష్ణ ప్రసాద్, ఎంపీటీసీ విశ్వనాథపల్లి శివకుమార్, సర్పంచ్ విశ్వనాథపల్లి ఉమాదేవి, నియోజకవర్గ తెలుగు నాయుడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు, దుగ్గిరాల మండల తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి చంటి, మైనార్టీ నాయకులు టైలర్ బాషా, ప్రసంగి కొండలు, ప్రసంగి స్వామి, కేసంనేని వాసు, ఖురేషి, సాంబ నాయక్, లాలూ నాయక్, గరిక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.